# శ్రీ ఆది శంకరాచార్య

(జీవిత విశేషాలు, సిద్ధాంతం - సంక్షిప్తంగా)



కళానిధి సత్యనారాయణ మూర్తి

డా॥ రేమెళ్ళ అవధానులు

శ్రీ వేదభారతి

# శ్రీ ఆది శంకరాచార్య

## విషయసూచిక

### 1వ అధ్యాయము


1. జననం–విద్యాభ్యాసం 1

2. కార్యోన్ముఖులైన శంకరులు 3

3. గోవిందపాదుల ఆశ్రమంలో 4

4. కాశీక్షేత్రానికి ప్రయాణం 5

5. దిగ్విజయ యాత్ర 6


### 2వ అధ్యాయము


1. గౌడపాదులు 10

2. శంకర భగవత్పాదులు 12

3. శంకరుల రచనలు 13


### 3వ అధ్యాయము


1. అద్వైతము – సారసంగ్రహము 15

2. బ్రహ్మము 17

3. బ్రహ్మము – జ్ఞాన స్వరూపము 18

4. బ్రహ్మ సత్యం 19

5. జగన్మిథ్య 22

6. జీవో బ్రహ్మైవ నా పరః 26

7. బ్రహ్మము – ఈశ్వరుడు – జీవుడు 29

8. బంధము – మోక్షము 32

9. నిర్గుణ బ్రహ్మము – సగుణ బ్రహ్మము 35

10. ఈశ్వరుడు – సృష్టి 37

11. ప్రమాణాలు – జ్ఞాన సముపార్జన 39

12. ఆస్తికత 41

13. కొన్ని మౌలిక అభిప్రాయాలు 43

14. మాయ–అవిద్య 45

**4వ అధ్యాయము**

1. అద్వైతము – ఇతర సిద్ధాంతాలు 47

2. ఇతర అద్వైత సిద్ధాంత ప్రవర్తకులు 48

3. శ్రీ శంకరుల కృషి – తరతరాలకు స్ఫూర్తిదాయకం 51

**ఉపయుక్త గ్రంథాలు** 53

## శ్రీ ఆది శంకరుల దిగ్విజయ యాత్ర - కొన్ని మార్గస్థలాలు

1. కాలడి (కేరళ) – జన్మస్థలం
2. ఓంకారేశ్వర్ (గుజరాత్)
   – శ్రీ గోవింద భగవత్పాదులవారి వద్ద శిష్యరికం
3. వారణాసి – భాష్యరచన, పద్మపాదుల శిష్యరికం
4. బదరీనాథ్ – సూత్రభాష్యం
5. ప్రయాగ – కుమారిల భట్టు దర్శనం
6. మాహిష్మతి (బీహార్)
   – మండన మిశ్రుని ఓటమి–సురేశ్వరాచార్యులుగా శిష్యరికము.
7. శ్రీశైలం – సౌందర్యలహరి రచన
8. గోకర్ణం (కర్నాటక)
9. మూకాంబిక – హస్తామలకుని శిష్యరికం
10. శృంగేరి – శారదాపీఠం స్థాపన, తోటకాచార్యుల శిష్యరికం.
11. కాలడి – మాతృమూర్తికి అంత్యక్రియలు
12. రామేశ్వరం – దిగ్విజయ యాత్ర ప్రారంభం
13. కాంచీపురం – కామాక్షీదేవి దర్శనం
14. తిరుపతి –
15. ద్వారక – శంకరమఠం స్థాపన
16. ఉజ్జయిని – మహాకాళేశ్వరుని దర్శనం
17. కామరూప (అస్సాం) – నవగుప్తునితో సంవాదము
18. పూరీ (ఒరిస్సా) – మఠం స్థాపన
19. కాశ్మీర్ – సర్వజ్ఞపీఠం అధిరోహణ
20. బదరీనాథ్
21. కేదారనాథ్ – అంతర్ధానం

# ముందుమాట

భారతీయ తత్త్వశాస్త్రంలో ప్రధానమైన అంశం పరిణామశీలం. ఏదో ఒకే ఒక గ్రంథం మీద ఆధారపడడం గాని, వ్యతిరేక భావాలను నిరసించడంగాని, నా సిద్ధాంతమే ప్రామాణికమైనది, ఇతరులది విపరీతమైనది అనే నిరంకుశ భావాలు కలిగిఉండడం గాని భారతదేశంలో ఎప్పుడూ లేదు. వేదాలు పరమప్రమాణాలని నమ్మేరోజులలో కూడా, వేద ప్రమాణాన్ని అంగీకరించని చార్వాకం, భౌద్ధం, జైనం మొదలైన నాస్తిక భావాలను మతాలను సహించి వాటికి దర్శనస్థాయిని కల్పించి ఉదారభావనా వీచికలు మధ్య విలసిల్లిన దేశం మనది.

మధ్యప్రాచ్యంలో పుట్టిన మతాలలో వారి వారి మత గ్రంథాలనధిగమించి ఆలోచించే స్వేచ్ఛ ఎవ్వరికి లేదు. తద్విరుద్ధంగా సనాతన ధర్మం కొన్ని మౌలిక ధర్మాలను సార్వజనీనంగా, సార్వకాలికంగా గుర్తించి మిగితా ధర్మాలను యుగధర్మంగా భావించి కాలానుగుణంగా మార్పుకు తావిచ్చింది. ఈ కారణంగానే హిందువుల వ్యక్తి పరశాసనాన్ని (personal law) క్రోడీకరించి కాలానుగుణంగా మారుస్తున్నారు. దీనికి హిందువుల నుండి వ్యతిరేకత లేదు. మరి ఇతర మతాల వ్యక్తిపరశాసనాన్ని కాలనుగుణంగా మార్చే పరిస్థితి లేదు. ఈ విషయం ఎందుకు ప్రస్తావించబడిందంటే భారతీయ ఆలోచనా విధానం ప్రగతిని అడ్డుకోదు. (will not tolerate stagnation) దీని వల్లే అద్భుతమైన భావవిన్యాసాలతో అలరించే షడ్దర్శనాలు, ఆధ్యాత్మతత్త్వాన్ని విభిన్నరీతులలో ఆవిష్కరించిన త్రిమతాలు వెలిసాయి. ఇదంతా ఒక ఉదారమైన వాతావరణంలో జరిగింది. ఆ సహనశీలం భారతదేశంలో లోపించి ఉంటే అపారమైన, మెదడుకు పదనుపెట్టి ఉజ్జీవింపజేసే

సారస్వతం ఉద్భవించి ఉండేది కాదు. వేదాంత చర్చలు జరిగినా అవి సత్యాన్వేషణకే దారి తీసాయి. తప్ప వైషమ్యాలను పెంచలేదు.

పై నేపథ్యంలో ఉద్భవించినవే త్రిమతాలు వీటికి ప్రాతిపదిక ఉపనిషత్తులు, బ్రహ్మసూత్రాలు, భగవద్గీత. వీటిని ప్రస్థాన త్రయం అంటారు. ప్రస్థానం అంటే ఆధ్యాత్మిక జీవితంలో ముందుకు సాగడం. ఉపనిషత్తులను శృతి ప్రస్థానం అని, బ్రహ్మసూత్రాలను స్మృతి ప్రస్థానం అని అంటారు. ఉపనిషత్తులు వేదంలో చివరనున్న జ్ఞానకాండంలోనివి. వీటి సారాన్ని బాదరాయణ మహర్షి సూత్ర రూపంలో క్రమబద్ధీకరించాడు. అవే బ్రహ్మసూత్రాలు. ప్రపంచ వ్యాప్తంగా అత్యంత భావనాపటిమగలిగిన గ్రంథంగా కొనియాడబడుతున్న గ్రంథం భగవద్గీత. ఇది ఆధ్యాత్మిక, లౌకిక జీవితాలు రెండింటికి సమాన ప్రాధాన్యం ఇచ్చిన గ్రంథం. ప్రస్తుత జీవన విధానంలోని ఒత్తిడులను, సవాళ్లను తట్టుకుని ముందుకు సాగడానికి ఈ గ్రంథం ఇచ్చే మార్గదర్శకాలు మరెక్కడా లభించవంటే అతిశయోక్తి కాదు.

పై మూడు గ్రంథాల మీద మొదట వ్యాఖ్యానం వ్రాసింది శంకర భగవత్పాదులు (788-820 AD) వీరి వ్యాఖ్యానాలు ఇతర రచనలు అద్వైత పరంగా సాగాయి. బ్రహ్మ సత్యనిత్యత్వం, జీవబ్రహ్మైకం, ప్రపంచ మిథ్యాత్వం, నిర్గుణ, నిరాకార బ్రహ్మం మీద ధ్యాన నిష్ఠలో అద్వైత సిద్ధి పొందడమే మోక్షం. అనే ప్రధానాంశాలు గల ఈ సిద్ధాంతం వెలవడం భారతీయ తత్త్వశాస్త్ర ప్రస్తానంలో ఒక మైలురాయి. నాస్తిక దర్శనాలను, మతాలను ఖండించి, వేద ప్రతిపాదితమైన ఆస్తిక మతస్థాపనే అద్వైతమత ప్రధానధ్యేయం. 11వ శతాబ్ధంలో భగవద్రామానుజులు (1017-1137AD) రంగప్రవేశం చేసి విశిష్టాద్వైతం ప్రచారం చేసేంత వరకు అద్వైతం అప్రతిహతంగా సాగింది.

రామానుజులు జీవబ్రహ్మైక్యాన్ని ఒప్పుకోలేదు. పరమాత్మ దివ్యమంగళ స్వరూపడని, అనంతకళ్యాణగుణ సమన్వితుడని, జీవులు ఆయనకు దాసులని, జీవాత్మలు అనంతం అని, ప్రపంచం సత్యమని జ్ఞానంతో కూడిన భక్తిద్వారా మోక్షం పొందవచ్చునని ప్రవచించారు. వీరి సిద్ధాంతంలో మోక్షమంటే వైకుంఠంలో పరమాత్మ సన్నిధిలో ఆనందానుభూతి పొందడమే. ఇది పరమాత్మ మీద అచంచల భక్తి ద్వారానే సాధ్యం.

తరువాత వచ్చిన మధ్వాచార్యులు వారు (1238-1317AD) విశిష్టాద్వైత సిద్ధాంతానికి చాలా వరకు పోలిన వారి ద్వైత సిద్ధాంతాన్ని ప్రచారం చేశారు. వీరు కూడా జీవాత్మలు అనేకమని, జీవాత్మ, పరమాత్మ వేరు వేరు తత్త్వాలని, జగత్తు సత్యమని, ప్రధానంగా సిద్ధాంతీకరించారు. శ్రీ రామానుజులు, శ్రీ మధ్వులు ఇద్దరు గొప్ప వైష్ణవాచార్యులే.

ప్రస్తుతం ఈ మూడు సిద్ధాంతాలకు చెప్పుకోదగ్గ అనుయాయులున్నారు, పీఠాధిపతులున్నారు, పుణ్యక్షేత్రాలున్నాయి. అన్నింటికంటె ప్రధానంగా, మూడు సిద్ధాంతాలు వేద ప్రమాణాన్ని అంగీకరించినదే, ఆస్తిక మతాలే, భక్తికి ప్రాధాన్యత నిచ్చినవే కావడం చేత విబేధంతో బాటు కొంత సారూప్యత ఉందనుకోవడం ప్రస్తుతకాలంలో శ్రేయస్కరం.

ప్రధానంగా అందరూ గుర్తించవలసింది ముగ్గురు ఆచార్యులు మహామేధావులు, పాండిత్యంలో ఉద్దండులు, శతాధిక గ్రంథకర్తలు, భారతదేశం నలుమూలలా సంచారం చేసి పండిత సభలలో పాల్గొని సిద్ధాంత ప్రచారాన్ని చేసి జైత్రయాత్రలు నడిపిన మహానుభావులు. విజ్ఞులైన వారందరు ఈ మూడు సిద్ధాంతాలను అధ్యయనం చేసి వాటి సౌరభాన్ని ఆఘ్రాణించవలసిందే. మరొక ప్రధానాంశం ఏమిటంటే ఉదాహరణకి ద్వైతులు, అద్వైతం అధ్యయనం చేసి అర్థం

చేసుకుంటే  కదా వారి ద్వైతంలో గల విశేషమేమిటో తెలుస్తుంది? అలాగే ఇతర సిద్ధాంతాల అవగాహనలో కూడా. ఈ సిద్ధాంతాల తులనాత్మక పరిశీలన ద్వారానే తమ స్వసిద్ధాంతాన్ని సమగ్రంగా అర్థం చేసుకోవడం దానిలోని విశిష్టతను గ్రహించడం సాధ్యమవుతుంది. ఈ చిన్న పుస్తకాన్ని అదే ధ్యేయంతో ఈ గ్రంథ రచన జరిగింది.

ఈ సిద్ధాంతాల మీద ఉద్దండులు వ్రాసిన గ్రంథాలను బండ్లకెత్తవచ్చు. యాంత్రిక జీవితంలో వాటిని అధ్యయనం చెయ్యడం ఎంతమందికి సాధ్యం? అందుచేత త్రిమతాచార్యుల జీవిత విశేషాలును సిద్ధాంతాలను సంక్షిప్తంగా ఈ పుస్తకంలో పరిచయం చేసి మాన్యులైన పాఠకులకు వాటి మీద కనీస అవగాహన కల్పిద్ధామనే మా సదుద్దేశాన్ని సాదరంగా స్వీకరిస్తారని ఆశిస్తూ,

హైదరాబాదు
జూన్, 2015

**రేమెళ్ళ అవధానులు**
శ్రీ వేద భారతి